# 32

# విషాదాంత ముగింపునకు వచ్చిన మంచి రాజు

## యూదా రాజైన యోషీయా

## (2 రాజులు 22:1-23:30)

ఈ వరుస క్రమములో మనము చదివిన రాజులలో ఎక్కువ మంది "చెడ్డ" వారు, క్రీ.పూ. 930 నుండి 586 వరకు ఉన్న సమయంలో, ఈ రాజ్యాల పూర్తి కాలములో, ఈ పాఠాలలో ఈ రాజు మంచివాడుగా సూచించబడ్డాడు.

ఇతని పేరు యోషీయా,[1] దక్షిణ రాజ్యము నాశనము చేయబడి బబులోను చెరకు తీసుకొని పోబడక ముందు, ఇతడు నిర్వహించిన గొప్ప సంస్కరణోద్యమమం కారణముగా అతను గుర్తింపబడ్డాడు. దేవుని ధర్మశాస్త్రము పట్ల అతనికున్న భక్తిలో, యోషీయా మనకు మంచి ఉదాహరణ నందిస్తున్నాడు. అయితే, ఓడిపోవుటకు కారణమైన యుద్ధంలో అనామక మరణం మరణించాడు. అతని సంస్కరణ మరియు మరణం సంస్కరణల అతని జీవితములో ఈ రెండు దశలనుండి మనం కొన్ని విషయాలు నేర్చుకొనవచ్చును.

### యోషీయా సంస్కరణలు

**సంస్కరణలకు నేపథ్యం**

*ఉత్తర రాజ్యములో:* క్రీ.పూ. ఎనిమిదవ శతాబ్దం (సుమారు 722) చివరి భాగములో, ఉత్తర రాజ్యము, ఎక్కువగా దాని చెడ్డ రాజుల కారణంగా విగ్రహారాధనలో ఇమిడి పోయారు. దేవుడు వారికి విరోధంగా అష్షూరును పంపాడు. ఇశ్రాయేలీయులు నాశనం చేయబడ్డారు మరియు వారిక ఎప్పటికి తిరిగి రాకుండ చెరలోనికి తీసుకొని పోబడినారు.

*దక్షిణ రాజ్యములో:* దక్షిణ రాజ్యము మంచి మరియు చెడ్డ రాజులిద్దరిచేత పరిపాలింపబడినది. మంచి రాజులలో ఒకడు హిజ్కియా, మరియు చెడ్డ రాజులలో దుష్టుడైన ఒక రాజు అతని కుమారుడైన మనష్షే, ఇతడు యూదా చివరి నాశనానికి కారకుడయ్యాడు (2 రాజులు 21:9-15). మరొక చెడ్డ రాజైన ఆమోను అను అతని కుమారుడు మనష్షే తరువాత రాజయ్యాడు (2 రాజులు 21:19-22). ఆమోను తన అధికారుల చేత చంపబడినప్పుడు, అతని కుమారుడైన యోషీయా ఎనిమిది సంవత్సరముల వయసులో రాజయ్యాడు. యోషీయా క్రీ.పూ. 640-609 మధ్య యెరూషలేములో ముప్పై ఒక్క సంవత్సరాలు పరిపాలించాడు (2 రాజులు 21:25-22:1). 2 రాజుల గ్రంథకర్త అతని జీవితాన్ని "అతడు యెహోవా దృష్టికి యథార్థముగా నడచుచు, కుడియెడములకు తిరుగక తన పితరుడగు దావీదు చూపిన ప్రవర్తనకు సరిగా ప్రవర్తించెను" (2 రాజులు 22:2) అని చెప్పుట ద్వారా సంక్షేపించాడు.

**సంస్కరణల ప్రారంభము**

2 రాజులు 22:3–23:25లో, యోషీయా పునరుద్ధరణోద్యమమును గూర్చి మనము చదువుతాము. అతడు ఇరవైఆరు సంవత్సరములప్పుడు, అతని పాలనలో పద్దెనిమిదవ సంవత్సరమున క్రీ.పూ. 622లో సంస్కరణలను ఆరంభించాడు (22:3). ఏదిఏమైనా, "తన యేలుబడియందు ఏనిమిదవ సంవత్సరమున తానింకా బాలుడైయుండగానే అతడు తన పితరుడైన దావీదు యొక్క దేవుని యొద్ద విచారించుటకు పూనుకొనిని వాడై, పండ్రెండవ యేట ఉన్నత స్థలములను దేవతా స్తంభములను పడగొట్టి, చెక్కిన విగ్రహములను పోత విగ్రహములను తీసివేసి, యూదా దేశమును యెరూషలేమును పవిత్రము చేయనారంభించెను" అని 2 దినవృత్తాంతములు 34:3 వివరిస్తుంది. మందిరములో ధర్మశాస్త్ర ప్రతిని గూర్చి తెలుసుకొన్నప్పుడే, యోషీయా ఇంతకు ముందే సంస్కరణలను ప్రారంభించాడని నమ్ముట ద్వారా ఈ రెండు వృత్తాంతములను సమన్వయ పరచవచ్చును (2 దినవృత్తాంతములు చెప్పినట్లు). మరోవిధంగా, అతడు పదహారు సంవత్సరముల వయసప్పుడు "దేవుని వెదకుట' ' ప్రారంభించాడు; మరియు అతడు ఇరవై సంవత్సారాలప్పుడు విగ్రహారాధనకు వ్యతిరేకంగా యుద్ధం ప్రారంభించాడు.

మంచి చేయుటకు యోషీయా ఇంతకుముందే ఆసక్తి ఉన్నట్లు మనకు తెలుసు, దేవుని గృహమైన మందిరమును అంతకు ముందే బాగుచేయటం ప్రారంభించాడు (2 రాజులు 22:5). మందిరములో ఇవ్వబడిన ధనము పనివారికి అప్పగింపబడినదో లేదో తెలుసుకొనుటకు శాస్త్రీ మనుమడైన షాఫానును యోషీయా ప్రధాన యాజకుని యొద్దకు పంపించాడు (22:3–7). అతనక్కడకి వెళ్లేసరికి, ప్రధానయాజకుడైన హిల్కీయా తానొక పుస్తకం కనుగొన్నట్లు షాఫానుకు చెప్పాడు. ఈ పుస్తకం సంస్కరణకు ఆధారమయింది. షాపాను పుస్తకమును చదువుతూ ఉండగా రాజు విని మారుమనస్సు పొందాడు (22:10–13) ప్రవక్తిణియగు హుల్దా యొద్దకు అతడు మనుష్యులను పంపించాడు. ఆమె ఇలా చెబుతూ యోషీయాకు ప్రతిస్పందించింది:

> ... ఈమె వారితో ఇట్లనెను – మిమ్మును నా యొద్దకు పంపిన వానితో ఈ మాట తెలియజెప్పుడి – యెహోవా సెలవిచ్చినదేమనగా – యూదా రాజు చదివించిన గ్రంథములో వ్రాయబడియున్న కీడంతటిని ఏదియు విడిచిపెట్టకుండ నేను ఈ స్థలముమీదికిని దాని కాపురస్థులమీదికిని రప్పింతును. ఈ జనులు నన్ను విడిచి యితరదేవతలకు ధూపము వేయుచు, తమ సకల కార్యములచేత నాకు కోపమ పుట్టించి యున్నారు గనుక నా కోపము ఆరిపోకుండ ఈ స్థలముమీద రగులుకొనుచున్నది. యెహోవా యొద్ద విచారణ చేయుటకై మిమ్మును పంపిన యూదారాజునకు ఈ మాట తెలియపరచుడి – ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా సెలవిచ్చునదేమనగా – ఈ స్థలము పాడగుననియు, దాని కాపురస్థులు దూషణాస్పదులగుదురనియు, నేను చెప్పిన మాటలను నీవు ఆలకించి, మెత్తని మనస్సుకలిగి యెహోవా సన్నిధిని దీనత్వము ధరించి, నీ బట్టలు చింపుకొని నా సన్నిధిని కన్నీళ్లు రాల్చితివి గనుక నీవు చేయు మనవిని నేను అంగీకరించియున్నాను. నేను నిన్ను నీ పితరుల యొద్ద చేర్చుదును; నీవు నెమ్మది నొందినవాడవై సమాధికి చేర్చబడుదువు. నేను ఈ స్థలము మీదికి రప్పింపబోవు కీడును నీవు నీ కన్నులతో చూడనే చూడవు; ఇదే యెహోవా వాక్కు. అంతట వారు ఈ వర్తమానమును రాజునొద్దకు తెచ్చిరి (22:15బి–20).

వాక్యం ప్రకారం, మందిరములో దేవుని చట్టము కలిగిన పుస్తకము కనుగొనుటతో, మరియు ఆ పుస్తకము కనుగొనుటలో యోషీయా ప్రతిస్పందనతో యోషీయా సంస్కరణలు శ్రద్ధగా

ప్రారంభమయినది.

**యోషీయా చర్యలు**

ప్రవక్త్రియైన హుల్దా ద్వారా దేవుడు తన ప్రజలపై తీర్పును ప్రకటించాడు. అయినప్పటికి యోషీయా, యూదాను నాశనం చేయాలనుకొన్న దేవుని నిర్ణయాన్ని మార్చాలన్న నిరీక్షణతో, సంస్కరణ ప్రయత్నాలు చేసినట్లు స్పష్టమవుతుంది. యోషీయా ఏమేమి పునరుద్ధరించాడు? అతడేమి చేసాడు?

*ధర్మశాస్త్రము చదువుట.* మొదట, యోషీయా ధర్మశాస్త్రాన్ని యూదా ప్రజల యెదుట చదివి, ఇశ్రాయేలీయలందరు యెహోవాతో నిబంధనను స్థిరపరచాలని చెప్పాడు (2 రాజులు 23:1–3).

*విగ్రహారాధనను మాన్పించుట.* రెండవది, యోషీయా దేశంలో విగ్రహారాధన లేకుండ చేయుటకు చర్యలు తీసుకొన్నాడు:

(1) అతడు దేవుని మందిరములో నుండి విగ్రహా సంబంధ పాత్రలను బయటికి తెచ్చాడు, మరియు అతడు అషేరా విగ్రహాన్ని కూడ తీసివేయించాడు. అతడు "యెహోవా మందిరమందున్న పురుషగాముల ఇండ్లను పడగొట్టించెను." అతడు సూర్యునికి ప్రతిష్ఠించిన గుఱ్ఱములను, రథములను అగ్నితో కాల్చివేసెను. యూదారాజులు దేవుని మందిరములో కట్టిన వివిధ అనధికార కట్టడలను తొలగించాడు. యెరూషలేములోను, ఇతర స్థలాలలోని విగ్రహఆరాధనా స్థలములను, మరియు ఉన్నత స్థలములను అతడు నాశనం చేశాడు. ఇంకా అతడు కర్ణపిశాచి గలవారిని, సోదె చెప్పువారిని తీసివేశాడు (2 రాజులు 23:4, 6, 7, 11–14, 24).

(2) అతడు యెరూషలేములోను మరియు యూదా అంతటను వివిధ ఉన్నత స్థలములలో "విగ్రహములకు ధూపము వేయు యాజకులనందరిని నిలిపి వేశాడు" (2 రాజులు 23:5).

(3) అతడింకా ఉత్తర ప్రాంతమైన ఇశ్రాయేలు దేశములోనికి వెళ్లి విగ్రహారాధనను తీసివేయు ప్రయాత్నాలు చేశాడు.[2] 1 రాజులు 13:1, 2లో ప్రవక్త ప్రవచించినట్లుగానే. అతడు బేతేలులో యరొబాము కట్టిన బలిపీఠమును నాశనం చేశాడు. అతడు ఉత్తర దేశంలో "ఉన్నత స్థలముల యొక్క యాజకులనందరిని" చంపివేశాడు (2 రాజులు 23:15–20).

*ఆరాధనను కేంద్రీకరించుట.* మూడవది, యోషీయా దేవుని ఆజ్ఞల ప్రకారము యెరూషలేములో దైవారాధనను కేంద్రీకరింప జూచాడు. అతడు అనధికారిక ఆరాధన స్థలాలను అపవిత్రపరచి, ఇతర స్థలాలలో సేవచేస్తున్న యాజకులను, ఇష్టపడినవారిని యెరూషలేమునకు తీసుకొనివచ్చాడు (2 రాజులు 23:8).

*మానవబలులు ఆపబడుట.* నాల్గవది, యోషీయా తమ పిల్లలను బలి ఇచ్చే స్థలమైన "తోఫేతును," మానవ బలుల అభ్యాసాన్ని నిలుపు చేయుటకు "అపవిత్ర పరిచాడు"[3] (2 రాజులు 23:10).

*పస్కా పండుగ ఆచరించుట.* ఐదవది, ధర్మశాస్త్రములో వ్రాయబడినట్లు అతడు గొప్ప పస్కాను ఏర్పాటు చేశాడు. మనమిలా చదువుతాము,

> అంతట రాజు–నిబంధన గ్రంథమునందు వ్రాసియున్న ప్రకారముగా మీ

> దేవుడైన యెహోవాకు పస్కాపండుగను ఆచరించుడని జనులకందరికి ఆజ్ఞాపింపగా ఇశ్రాయేలీయులకు న్యాయము నడిపించిన న్యాయాధిపతులున్న దినములనుండి ఇశ్రాయేలు రాజుల యొక్కయు యూదా రాజుల యొక్కయు దినములన్నిటి వరకు ఎన్నడను జరుగనంత గొప్పగా ఆ సమయమందు పస్కా పండుగా ఆచరింపబడెను. ఈ పండుగ రాజైన యోషీయా యేలుబడిలో పదునెనిమిదవ సంవత్సరమందు యెరూషలేములో యెహోవాకు ఆచరింపబడెను (2 రాజులు 23:21-23).

యోషీయా సంస్కరణలను గూర్చి మనమాలోచించినప్పుడు, యూదా ఎంత ఆత్మీయ లోతులో కూరుకు పోయిందో మనం గమనించవచ్చును! ఉత్తర రాజ్యమును నాశనం చేసినట్లు దేవుడు దక్షిణ రాజ్యమును నాశనం చేయుటలో ఆశ్చర్యం లేదు!

## యోషీయా సంస్కరణల ఫలితాలు

యోషీయా సంస్కరణలు ఫలితం లేక పరిమాణం ఏమిటి? విచారకరంగా, అది చాలినంతలేదు. అది "చాలా తక్కువ, చాలా ఆలస్యం." వెనుకకు మళ్లుటకు యూదా చాలా చెడిపోయింది. యోషీయా జీవితాన్ని ఈ క్రింది మాటలలో 2 రాజుల గ్రంథకర్త సంగ్రహించాడు:

> అతనికి పూర్వమున్న రాజులలో అతనివలె పూర్ణ హృదయముతోను పూర్ణాత్మతోను పూర్ణబలముతోను యెహోవా వైపు తిరిగి మోషే నియమించిన ధర్మశాస్త్రము చొప్పున చేసిన వాడు ఒకడును లేడు.
>
> అయినను మనష్షే యెహోవాకు – పుట్టించిన కోపమును బట్టి ఆయన కోపాగ్ని ఇంకను చల్లారకుండ యూదా మీద మండుచునే యుండెను. కాబట్టి యెహోవా – నేను ఇశ్రాయేలు వారిని వెళ్లగొట్టినట్లు యూదావారిని నా సముఖమునకు దూరముగా చేసి, నేను కోరుకొనిన యెరూషలేము పట్టణమును, నా నామమును అచ్చట ఉంచుదునని నేను చెప్పియున్న మందిరమును నేను విసర్జించెదనని అనుకొనియుండెను (2 రాజులు 23:25-27).

యోషీయా సంస్కరణలు, రాజ్యములో కొన్ని బయటి సమస్యల పట్ల జాగ్రత్త తీసుకొంది, కాని వాస్తవమైన సమస్య ప్రజల హృదయాలలో ఉంది. వారు ఎంతో కాలం ముందు, మనష్షే దినములలో మరియు ఇంకా ముందు, వారి హృదయములలో దేవుని నుండి తిరిగి పోయారు. అయిన వారిప్పుడు పస్కా పండుగ మరియు మోషే ధర్మశాస్త్రపు ఇతర విషయాలు పాటించినప్పుడు, రాజుగారి వత్తిడివలన మాత్రమే అలా చేశారు కాని, దేవుని పట్ల ప్రేముండుటవలన లేక ఆయనకు విధేయులవ్వాలన్న కోర్కె ఉండుటవలన కాదు. యోగ్యమైన ఆత్మీయ పునఃప్రారంభం లేకుండ బహ్య పునరుద్ధరణ ఎప్పటికి సరిపోదు.

## యోషీయా సంస్కరణలు మనకేమి బోధిస్తున్నాయి?

మనమందరము, దేవుని వాక్యం పట్ల మరియు ఆయన మార్గము పట్ల యోషీయా కలిగియున్న ఒక విధమైన ఆసక్తి కలిగి ఉండాలి. ఆయనకులా మనము, మన పూర్ణ హృదయాలతో, మన పూర్ణ ఆత్మతో మరియు మన పూర్ణ శక్తితో దేవుని వైపు తిరుగవలసిన అవసరం ఉంది! దానితో పాటు, ఏదైనా తప్పయినప్పుడు, దానిని సరిదిద్దుటకు దేవుని వాక్యము – బైబిలు – మన హృదయాలలో ఉండాలని మనం తెలుసుకొనవలసిన అవసరం ఉంది!

నీ జీవితం సరిగా లేనట్లయితే, దానిని ఎలా సరి చేయాలో నేర్చుకొనుటకు దేవుని పుస్తకం వైపు తిరుగు! మత ప్రపంచములో ఏదైనా గందరగోళం ఉన్నట్లయితే, ఎలా ఆరాధించాలి లేక దేవుని ఎలా సేవించాలి అను విషయంలో ఏకాభిప్రాయం లేక వేరు వేరు పద్ధతులను క్రైస్తవ్యంలో అభ్యసించు వారు ఉన్నట్లయితే, దేవునికి అంగీకరమైన మార్గమును కనుగొనుటకై బైబిలు వైపు తిరగాలి! సంఘములో సమస్యలు ఎదురైనట్లయితే, సమస్యను తీర్చుటకు మనం దేవుని వాక్యం వద్దకువెళ్లాలి! దేవుని పుస్తకం నిర్దేషించునట్లుగా మనం దేవుని సేవించవలసిన అవసరాన్ని గూర్చి యోషీయా సంస్కరణ వాగ్ధాటితో మాట్లాడుతంది.

**యోషీయా ఎలా మరణించాడు?**

యోషీయా దుఃఖకరమైన ముగింపుకు చేరుకొన్నాడు. అతడు మంచి వ్యక్తి – గొప్పవాడు – అను వాస్తవానికి బదులు, యోషీయా జీవితం ముందుగానే ఆకస్మికముగా ముగిసింది; అతడు చనిపోయినప్పుడు అతడు కేవలం ముప్పైతొమ్మిది సంవత్సరముల వాడు.

క్రీ.పూ. 609లో యోషీయా మరణమును గూర్చి మనం 2 రాజులు 23లో చదువుతాము:

> యోషీయా చేసిన ఇతర కార్యములను గూర్చియు, అతడు చేసిన దానినంతటిని గూర్చియు యూదారాజుల వృత్తాంతముల గ్రంథమందు వ్రాయబడియున్నది. అతని దినములయందు ఐగుప్తురాజు ఫరోనెకో అష్షూరు రాజుతో యుద్ధము చేయుటకై యూఫ్రటీసు నది దగ్గరకు వెళ్లుచుండగా తన్ను ఎదుర్కొన వచ్చిన రాజైన యోషీయాను మెగిద్దో దగ్గర కనుగొని అతని చంపెను. అతని సేవకులు అతని శవమును రథము మీద ఉంచి, మెగిద్దోనుండి యెరూషలేమునకు తీసుకొని వచ్చి అతని సమాధియందు పాతి పెట్టిరి (వచనాలు 28–30ఎ).

ఫరోనెకో సమాధనకరమైన హెచ్చరికతో యోషీయా వద్దకు దూతలను పంపినట్లు 2 దినవృత్తాంతములు సమాచారాన్ని జత చేస్తుంది:

> అయితే రాజైన నెకో అతని యొద్దకు రాయిబారులను పంపి – యూదా రాజా నీతో నాకేమి? పూర్వమునుండి నాకు శత్రువులగువారిమీదికేగాని నేడు నీ మీదికి నేను రాలేదు. దేవుడు త్వరగా చేయుమని నాకాజ్ఞాపించెను గనుక దేవుడు నాతో కూడ ఉండి నిన్ను నశింపజేయకుండునట్లు ఆయన జోలికి నీవురావద్దని చెప్పి నాకాజ్ఞాపించెను (2 దినవృత్తాంతములు 35:21).

ఐగుప్తు రాజు మనవిని యోషీయా తిరస్కరించాడు. మనకిలా చెప్పబడినది,

> అయినను యోషీయా అతనితో యుద్ధము చేయగోరి, అతని యొద్ద నుండి తిరిగిపోక మారు వేషము ధరించుకొని, యెహోవా నోటి మాటలుగా – పలుకబడిన నెకో మాటలను వినక మెగిద్దో లోయయందు యుద్ధము చేయవచ్చెను (2 దినవృత్తాంతములు 35:22).

ఫలితం యోషీయా యుద్ధములో చంపబడ్డాడు (2 దినవృత్తాంతములు 35:23–25).

**యోషీయా మరణమును గూర్చి ప్రశ్నలు**

యోషీయా మరణాన్ని గురించి అనేక వివరాలు మనలను కలవరపెడతాయి.

(1) *ఐగుప్తునకు వ్యతిరేకంగా యుద్ధము చేయుటకు యోషీయా ఎందుకు పట్టుబట్టాడు?* అష్షూరీయులు గొప్ప రాజ్యాన్ని వందల సంవత్సరాలు పరిపాలించారు; అయితే క్రీ.పూ. ఏడవ శతాబ్ది చివరి సగములో, వారి అధికారం తగ్గిపోయి వారి రాజ్యం శిథిలమయింది. అష్షూరు వారికి పన్నుకట్టి రాజ్యాలుగా ఉన్న ఇతర ప్రాంతాలవారు చేసినట్లు యోషీయా అష్షూరు నుండి తన స్వాతంత్ర్యం స్థిరమని స్పష్టంగా అనుకొన్నాడు. క్రీ.పూ. 609 కల్లా, అష్షూరు అంతకు ముందే అనేక ప్రముఖ యుద్ధాలలో ఓటమిపాలైనది. క్రీ.పూ. 612లో నీనెవె పతనమయింది, హారానులో శరణార్థ దేశంగా ఉన్న అష్షూరు క్రీ.పూ. 610లో త్రోసివేయబడినది. అష్షూరు సామ్రాజ్యం మొత్తం త్వరలోనే ముక్కలవటం మనం తేలికగా ఐగుప్తీయులు పోటిపడ్డారు.[4]

యోషీయా మరణ సమయములో, అష్షూరు బబులోనీయులతో యుద్ధము చేస్తుండగా, ఐగుప్తు అష్షూరు సహాయానికి వస్తుంది, బబులోను అష్షూరును ఓడించినట్లయితే, ఇంతకు ముందన్న అష్షూరు సామ్రాజ్యములో పడమటి భాగములో అధికారం కలిగియున్న ఐగుప్తును అది అడ్డగిస్తుందేమో అని ఒక వేళ ఐగుప్తీయుల భయం. శక్తివంతమైన బబులోను కంటె బలహీనమైన అష్షూరును ఎన్నుకోవటం మంచిదని ఫరో స్పష్టంగా అనుకొన్నాడు. బహుశా బబులోను వారి అభిమానమును సంపాదించుటకు, యోషీయా యుద్ధములో బబులోను పక్షం వహించాడు. కాబట్టి, అతడు ఐగుప్తీయులతో యుద్ధము చేయుటకు బయలు వెళ్లాడు. అతడు ఐగుప్తు రాజును స్పష్టంగా ఓడించలేదు, అయితే కొందరు సంభవింపబోవు యుద్ధములో - ఐగుప్తుకు సరిపడినంత సమయం నిలుపుదల చేసినందుకు ఇతనికి ఘనతను ఆపాదించారు, అయితే ఐగుప్తు అష్షూరు సంకీర్ణ బలగాలపై బబులోను జయమొందుటతో యుద్ధము ముగిసింది.

ఐగుప్తు వెనుకకు పోయింది; యోషీయా మీద ఫరోనెకో విజయం కారణంగా, తరువాత కొన్ని సంవత్సరాలు యూదా ఐగుప్తునకు పన్నుకట్టు దేశమయింది. యూదా మీద తరువాత రాజు ఎవరో కూడ ఐగుప్తీయులే నిర్ణయించారు (2 రాజులు 23:33-35). కర్కెమెషువద్ద బబులోను ద్వారా వారు ఓడింపబడుటతో, ఐగుప్తు అధికారం క్రీ.పూ. 605లో ముగిసింది.[5]

(2) *ఐగుప్తుతో యుద్ధం చేయాలనే యోషీయా నిర్ణయం సరైనదేనా?* కొందరు ఐగుప్తుతో యుద్ధం చేయాలను యోషీయా నిర్ణయం సరైనదే అంటారు. 2 రాజులు ఈ విషయం మీద తటస్థంగా, 2 దినవృత్తాంతములు, ఐగుప్తునకు వ్యతిరేకంగా యుద్ధము చేయుట ద్వారా యోషీయా దేవుని ప్రణాళికను తిరస్కరించాడని సూచిస్తుంది.

ఈ విషయములో దేవుని చిత్తాన్ని కనుగొనుటలో తప్పిపోవటమే ఇతని పొరపాటు. ప్రవక్తను కలవటానికి బదులు, అతడు తన సొంతంగా ఐగుప్తునకు వ్యతిరేకంగా యుద్ధానికి వెళ్లాడు.[6] తెలివిగలవాడుగా అతడేమి తెలుసుకొన్నాడో, యోషీయా అదే చేస్తున్నాడు; తన రాజ్యాన్ని క్షేమంగా ఉంచుకోవచ్చు అన్న అతని ఆలోచనను ఆధారం చేసుకోని అతని నిర్ణయం ఉంది. అయితే, అతడు ఒకవేళ, దేవుని మీద చాలా తక్కువ, తన సహజ జ్ఞానం మీద, సైన్యం బలం మీద ఎంతో ఎక్కువ ఆధారపడి ఉంటాడు. అతడు నడిపింపు కొరకు దేవుని సహాయం యొక్క అవసరతను గుర్తించినట్లయితే, అతడు తప్పని సరిగా దేవుని చిత్తాన్ని వెదకేవాడు. కనిష్టంగా చెప్పాలంటే, గత చరిత్ర నుండి చూస్తే, ఐగుప్తు దళాలను ఆపుజేయు యోషీయా

ప్రయత్నం పాపము కానట్లయితే, అవివేకము వ్యర్థముగా కనిపిస్తుంది.

భవిష్యత్తుకు సంబంధించి మనం కూడ తెలివిగల నిర్ణయాలు తీసుకొనవలసిన అవసరం ఉంది, అయితే, మనం కచ్చితంగా మానవ జ్ఞానంపై ఎప్పుడూ నమ్మికయుంచకూడదు. అంతకంటే, మనం ప్రతి విషయంలోను దేవుని నడిపింపును వెదకాలి.

(3) *యోషీయా "సమాధానముగా" మరణించాడా?*[7] యోషీయా సమాధానముగా తన సమాధికి వెళ్లతాడని హుల్దా చెప్పిన వాస్తవానికి సంబంధించి మరొక కలవరపెట్టే ప్రశ్న ఉన్నది (2 రాజులు 22:20). ఐగుప్తు బాణం ద్వారా కలిగిన గాయం కారణంగా యోషీయా మరణించటంవలన, అతని మరణం బాగా సమాధానముతో జరిగినట్లు కనిపించదు. యోషీయా – హింసాత్మక మరణపు దృశ్యంలో, హుల్దా ప్రవచనాన్ని ఎలా వివరించగలము?

ఒక సాధ్యత ఏమంటే, ప్రవక్తల ద్వారా అన్ని ప్రవచనాలు చేయబడినట్లుగానే, హుల్దా ప్రవచనం షరత్తులతో కూడినది.[8] విషయం ఇదైనట్లయితే, అతడు దేవుని మార్గములో నడిస్తే సమాధానంగా మరణిస్తాడని హుల్దా యోషీయాకు వాగ్దానం చెసాడు. ఫరోనెకోకు వ్యతిరేకంగా యుద్ధము చేసిన ఈ విషయంలో, యోషీయా దేవునికి విధేయత చూపుటలో తప్పిపోయాడు, సమాధానం కంటె తక్కువ మరణం మరణించాడు.

మరొక సాధ్యత ఏమంటే, హుల్దా వాగ్దానము, దేశపు అంతిమ నాశనం యోషీయా చూడదని దేవుడు ముందుగా చెప్పిన మాటతో సమానము. ఆ దృష్టితో అతడు బద్రపరచబడుటవలన, అతడు సమాధన సంబంధ మరణం పొందాడని మనం చెప్పవచ్చును. వాస్తవానికి, అది హుల్దా ప్రవచనం నొక్కి చెప్పుటలా కనిపిస్తుంది. ఆమె ఇలా చెప్పింది, "నేను ఈ స్థలము మీదికి రప్పింపబోవు కీడును నీవు నీ కన్నులతో చూడనే చూడవు" (2 రాజులు 22:20బి; చూడుము 2 దినవృత్తాంతములు 34:28).[9]

**యోషీయా మరణం మనకేమి బోధిస్తుంది**

*మంచి మనిషి మరియు గొప్ప మనిషి కూడ తప్పులు చేయగలడు; వారు పాపం చేయవచ్చును లేక అవివేకముగా ప్రవర్తింపవచ్చును.* అతడెప్పుడూ పాపం చేయడు – లేక అవివేకముగా ప్రవర్తింపడు, అతని నమ్మవచ్చు అనుటకు, ఎవరూ అతి మంచివారు లేక అధిక జ్ఞానులు కారు (చూడు 1 కొరింథీయులకు 10:12). బైబిలులో గొప్పవారైన ప్రజలు (యేసు తప్ప) తప్పులు చేశారు మరియు పాపం చేశారు. మనం శోధింపబడినప్పుడు దేవుడు సహాయం చేస్తానని అభయం ఇచ్చాడు (1 కొరింథీయులకు 10:13), కాని మనం పాపం చేయకుండా చూస్తానని కాని తప్పు నిర్ణయాలు తీసుకోకుండ కాపాడుతానని కాని, అభయం ఇవ్వలేదు.

*మనం పాపం చేసినప్పుడు – లేక మనమేమైన తప్పులు చేసినప్పుడు, తీర్పులో – బహుశా ఫలితాలు అనుసరిస్తాయి.* యూదా మరణము మరియు అతని సైనికుల ఓటమి యొక్క ఫలితం, యూదా ఐగుప్తు అధికారం క్రింద కొంతకాలం నివసించింది.[10]

*యోషీయా ఓడిపోయే యుద్ధములో చేరి తన జీవితాన్ని కోల్పోయినప్పటికి, అతడు జీవించియుండగా చేసిన మంచి ఇంకా గుర్తుంచుకొన బడినది.* మన విషయంలో కూడ అదే నిజమవ్వవచ్చును; మనం తప్పులు లేక పాపం చేసినప్పటికి, మనం చేసిన మంచి మనం మరణించిన తరువాత కూడ బ్రతికుంటుంది. విలియం షేక్స్పియర్ జూలియస్

సీజర్ నాటకములో, మార్క్ ఆంటోనిని సీజరును గురించి చెప్పాడు, "మనిషి చేసిన చెడు అతని తరువాత జీవిస్తుంది; మంచి తరచుగా అతని యెముకలతో – భూమిలో పాతిపెట్టబడుతుంది. కాబట్టి సీజరును విడిచిపట్టేద్దాము"[11] వాస్తవానికి, మనుష్యులు చేసిన మంచి జీవించియుండవచ్చును. మనం చేసిన ఏ మంచైనా గుర్తుంచుకొనబడుతుందని మనుష్యుల ద్వారా కాకపోతే దేవుని ద్వారా గుర్తుంచుకొనబడుతుందని తెలుసుకొని, యోషీయా కథ ద్వారా మనం మంచి చేయటలో తిరిక లేకుండ ఉండునట్లు ప్రోత్సాహింపబడాలి.

## ముగింపు

ఒక చివరి ప్రశ్న మిగిలి ఉంది: ఒక భక్తి పరుడు పాపము చేస్తే ఆ పాపాన్ని గురించి ఏమి చేస్తాడు? జవాబు క్రొత్త నిబంధనలో ఇవ్వబడినది. ఒక క్రైస్తవుడు పాపము చేసినట్లయితే, అతడు/ఆమె మారుమనస్సు పొందాలి లేక ఆ పాపమునుండి మళ్లుకోవాలి (అపొస్తలుల కార్యములు 8:22); అతడు లేక ఆమె పాపము ఒప్పుకోవాలి (1 యోహాను 1:9; యాకోబు 5:16); మరియు ప్రార్థనలో దేవుని క్షమాపణ కొరకు చూడాలి (అపొస్తలుల కార్యములు 8:22; యాకోబు 5:16). నీవు పాపము చేసిన క్రైస్తవుడవైతే, నీవు నీ పాపములనుండి మారుమనస్సు పొంది, నీ పాపాలను ఒప్పుకొని, ప్రార్థనలో దేవుని క్షమాపణ కొరకు ఎదురు చూచినట్లయితే, యేసు రక్తము నీ పాపములను, నీవు మొదట క్రైస్తవుడవైనప్పుడు ఎలా కడిగివేసిందో అదే విధంగా ఇప్పుడు నీ పాపాలను కడిగి వేస్తుంది.

---

సూచనలు

[1]యోషీయా యూదాకు పదహారవ రాజు. అతని కంటె ముందు అతని తండ్రి ఆమోను, అతని తరువాత అతని కుమారుడు యెహోయాహాజు సింహాసనాన్ని అధిష్ఠించారు. [2]అలా చేయుటలో, ఎన్నో సంవత్సరాలనుండి యూదాను, ఉత్తర రాజ్యమైన ఇశ్రాయేలుకు సంబంధించిన కొన్ని ప్రాంతాలను తన ఆధీనములో ఉంచుకొన్న అష్షూరు నుండి స్వాతంత్ర్యాన్ని నిశ్చయపరచుకొంటున్నాడు. ఆ సమయములో అష్షూరు బలహీనముగా ఉన్నది కాబట్టి నష్టం లేకుండ చూచుకొనుటకు అతడలా చేశాడనేది వాస్తవం. [3]"తోఫెతు" NASBలో ముద్రించిన అదనపు సమాచారములో "మండే స్థలము" అని వివరించబడినది. [4]చివరకు, క్రీ.పూ. 605లో, కర్కెమెషు వద్ద నెబకద్నెజరు II క్రింద ఉన్న ఐగుప్తీయులను ఓడించినప్పుడు, ఐగుప్తుపై పోటిలో బబులోను గెలిచింది. "ఆ సంఘటన పురాతన సిరియాలో బబులోను ప్రవీణతను దృఢంగా స్థాపించిన నిశ్చయమైన యుద్ధము" (Bernard H. Cochran, "Carchemish," in *Mercer Dictionary of the Bible*, ed. Watson E. Mills [Macon, Ga.: Mercer University Press, 1991], 136-37). [5]ఈ యుద్ధము యొక్క ఫలితాన్ని బైబిల్ క్రింది విధంగా తెలియజేస్తుంది: "బబులోను రాజు ఐగుప్తు నదికిని యూఫ్రటీసు నదికిని మధ్య ఐగుప్తురాజు వశమునున్న భూమియందంటిని పట్టుకొనగా ఐగుప్తు రాజు ఇక నెన్నటికిని తన దేశము విడిచి బయలుదేరుట మానెను" (2 రాజులు 24:7). [6]ఉదహరణకు హర్బర్ట్ లోక్‌యార్ ఇలా చెప్పాడు, "సాహస కార్యములో [నెకోతో యుద్ధము], యోషీయా తన ప్రవర్తనలో సమతూకపు లోపాన్ని తెలియజేశాడు. అలాంటి దండయాత్రను దేవుని మరియు ప్రవక్తలను సంప్రదించకుండ లేక ఒక వేళ యోచన లేకుండ వశపరచుకొనవచ్చుననుకొనినందున అతడు ఆక్షేపింపబడ్డాడు" (Herbert Lockyer, *All the Kings and Queens of the Bible* [Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1961], 142). [7]ఈ ప్రశ్నకు అలాంటి జవాబే James Burton Coffman and Thelma B. Coffman, *Commentary on Second Kings* (Abilene, Tex.: ACU Press, 1993), 290-91, 310-11లో యిచ్చారు. [8]ఈ ఉదాహరణకు, ఏ షరతులు లేకుండా, యోనా నీనెవె నాశనం కాబోతుందని ప్రకటించాడు. ప్రజలు మారుమనస్సు పొందనప్పుడు, దేవుడు తన మనస్సు మార్చుకొని పట్టణాన్ని నాశనం చేయలేదు. కాబట్టి, యోనా ద్వారా షరతు ప్రకటింపబడనప్పటికి, నీనెవె నాశనానికి సంబంధించిన ప్రవచనం షరతుతో ఉన్నట్లు మనం చూస్తాము. [9]యోషీయా సమాధానముగా మరణిస్తాడనే వాగ్దానమును, అతడు "యెరూషలేము నాశనము చూడకుండ" మరణిస్తాడను అర్థములో C. F. Keil వ్యాఖ్యానించాడు; (C. F. Keil and F. Delitzsch, *The Books of the Kings,*

trans. James Martin, Biblical Commentary on the Old Testament [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., n.d.], 481.) [10]ఫరోనెకోను యోషీయా ఆపు చేయక పోయినట్లయితే, బబులోనీయులు యూదాను నాలుగు సంవత్సరముల ముందు నుండే పరిపాలించేవారు; మరియు వారి పరిపాలన ఐగుప్తీయుల పరిపాలన కంటె మరి ఘోరంగా ఉండేది. ఇంకా యోషీయా చేసిన నిర్ణయాలకు అనంతర పరిణామాలు ఉంటాయి.

[11]William Shakespeare *Julius Caesar* III.ii.